Teej Festival celebbration at Veeranari Chakali Ilamma Women's University.




Students celebrated the Teej festival with great grandeur at the University Hostel campus. Vice-Chancellor Prof. Surya Dhanunjay attended the event as the chief guest; as part of the rituals, she offered ghee and prasadam into the sacred fire (Homa) and prayed for the well-being of all the students studying at the university. Subsequently, carrying the 'Merama' (Goddess Parvati) basket, she paid obeisance to Sevalal Maharaj ji with devotion and Reverance. Speaking on the occasion, the Vice-Chancellor explained that young women observe a nine-day fast and celebrate the Teej festival for universal well-being, noting its resemblance to the Bathukamma festival. She remarked that while this festival was once confined to Thandas (Banjara settlements), the Banjara community—now spread across the modern world—celebrate Teej Festival everywhere. She highlighted the significance of the festival, explaining that Banjaras pray to Shiva and Parvathi, for bountiful harvests and the welfare of the world. Registrar Gaddam Mallesham expressed his happiness in participating in the university-level Teej celebrations for the past five years. OSD Dr. G. Vijayalakshmi has expressed thanks to the full encouragement and support of the Vice-Chancellor Madam and the Registrar Sir who have been consistently able to provide all necessary facilities at the hostel, ensuring the students face no shortages or inconveniences. Principal Dr Loka Pavani, Director SC ST CELL Dr Rajani Malathi, PRO Dr Krishnaji Rao, Dr Deepika Joint director Annapurna, Dr Vinitha Pandey, Dr Priya, faculty members, and a large number of students participated in the festivities, singing Banjara songs and dancing to the beat of drums. Subsequently, the idols were traditionally immersed in the fountain located in front of the Darbar Hall.

నమస్తే తెలంగాణ

# ఐలమ్మ విశ్వ విద్యాలయంలో 'తీజ్'



వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం హాస్టల్‌లో విద్యార్థులు తీజ్ ఉత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా వర్సిటీ వీసీ సూర్య ధనుంజయ్ విచ్చేసి తీజ్ ఉత్సవంలో పాల్గొని విద్యార్థులందరికీ మంచి జరుగాలని ప్రార్థించారు. అనంతరం మేరామా(పార్వతి దేవి)బుట్టను ఆమె ఎత్తుకొని భక్తి శ్రద్ధలతో సేవాలాల్‌కు నమస్క రించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ కన్య పిల్లలు తొమ్మిది రోజుల పాటు ఉపవాస దీక్ష చే సి, విశ్వ కళ్యాణం కోసం తీజ్ పండుగను జరుపుకుంటారని అన్నారు. వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొ ఫెసర్ గడ్డం మల్లేశం మాట్లాడుతూ గత ఐదేళ్ళుగా విశ్వ విద్యాలయ స్థాయిలో తీజ్ పండుగలో పాల్గొ ంటున్నందుకు సంతోషంగా ఉందని అ న్నారు. వీసీ ఓఎస్‌డీ డాక్టర్ జి విజయ లక్ష్మి , ప్రిన్సిపాల్ డాక్టర్ లోకపావని పాల్గొన్నారు.

– సుల్తాన్‌బజార్, ఆగస్టు 25

మన తెలంగాణ
www.manatelangana.news
హైదరాబాద్

# చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో ఘనంగా తీజ్ ఉత్సవం



మన తెలంగాణ/గోషామ హల్ : కోఠిలోని మహిళా విశ్వవిద్యాలయంలో హాస్టల్ వేదికగా విద్యార్థులు తీజ్ ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య సూర్య ధనుంజయ్ ముఖ్యఅతిథిగా పాల్గొని తీజ్ కార్యక్రమంలో భాగంగా హోమంలో నెయ్యి, ప్రసాదా లను అగ్నికి సమర్పించి విశ్వవిద్యాలయంలో చదువుకున్న విద్యార్థులందరికీ మంచి జరగాలని ప్రార్థించారు. అనంతరం మేరామా (పార్వతీదేవి) బుట్టని ఎత్తుకొని భక్తి, శ్రద్ధలతో సేవాలాల్ కు నమస్కరించారు. ఈ సందర్భంగా ఉపకులపతి సూర్య ధనుంజయ్ మాట్లాడుతూ కన్నెపిల్లలు తొమ్మిది రోజులు పాటు ఉపవాస దీక్ష చేసి, విశ్వ కళ్యాణం కోసం తీజ్ పండుగను జరుపుకుంటారని, ఇది బతుకమ్మ పండుగను పోలి ఉంటుందని చెప్పారు. ఒకప్పుడు తండాలకు పరిమితమైన ఈ పండగ నాగరిక ప్రపంచంలో విస్తరించిన బంజారాలు ఇప్పుడు అన్నిచోట్ల జరుపు కుంటున్నారని అన్నారు. బంజారాలు ఈ పండగను పంటలు బాగా పండి విశ్వ కళ్యాణం జరగాలని ఆది దంపతులైన శివపార్వతు లను వేడుకుంటారని పండగ యొక్క విశిష్టతను తెలియజేశారు. రిజిస్ట్రార్ గద్దం మల్లేశం మాట్లాడు తూ గత ఐదేళ్లుగా విశ్వ విద్యాలయ స్థాయిలో తీజ్ పండగలో పాల్గొంటున్నందుకు తనకెంతో ఆనందంగా ఉందన్నారు. ఓ.ఎస్ .డి డాక్టర్ జి. విజయలక్ష్మి మాట్లాడుతూ ఉపకులపతి, రిజిస్ట్రార్ల ప్రోత్సాహంతో హాస్టల్లో అన్ని సదుపాయా లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వారు అందిస్తున్న సహాయ సహకారాలతో విద్యార్థులకు ఏ లోటు రాకుండా చూసుకుంటున్నా మని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ లోక పావని, ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ రజని మాలతి, డాక్టర్ దీపికారావు, పిఆర్ఓఆర్ కృష్ణాజి రావు, డాక్టర్ వినీత పాండే, డాక్టర్ ప్రియతో పాటు హాస్టల్ డైరెక్టర్లు, అధ్యాపక బృందం, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొని ఆటపాటలతో, డప్పు చప్పుళ్ల మధ్య బంజారా పాడుతూ నృత్యాలు చేశారు. తర్వాత సాంప్రదాయ బద్ధంగా వాటిని దర్బార్ హాల్ ముందున్న ఫౌంటెన్లో నిమజ్జనం చేశారు.